# State Visit of Chancellor of the Federal Republic of Germany to India (February 25-26, 2023)

February 20, 2023

# భారత్‌లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ చాన్సలర్ అధికారిక పర్యటన (ఫిబ్రవరి 25-26, 2023)

ఫిబ్రవరి 20, 2023

1. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ చాన్సలర్ గౌరవనీయ శ్రీ ఒలాఫ్ షోల్జ్ 2023 ఫిబ్రవరి 25-26 మధ్య భారత్‌లో అధికారికంగా పర్యటించనున్నారు. సీనియర్ అధికారులు మరియు అత్యున్నత స్థాయి వ్యాపార దిగ్గజాల బృందం ఆయన వెంట రానుంది. 2023 ఫిబ్రవరి 25న ఆయన న్యూఢిల్లీకి వస్తారు. ఆ తర్వాత 2023 ఫిబ్రవరి 26న బెంగళూరు వెళ్తారు.

2. ప్రస్తుత హోదాలో చాన్సలర్ షోల్జ్ భారత్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. 2011లో ద్వైవార్షిక అంతర్-ప్రభుత్వాల సంప్రదింపుల (ఐజీసీ) యంత్రాంగాన్ని ప్రారంభించిన తర్వాత జర్మన్ చాన్సలర్ ప్రత్యేకంగా భారత్‌ను సందర్శించడం ఇదే ప్రథమం. ప్రభుత్వ ఫ్రేమ్‌వర్క్‌నకు సంబంధించిన ఐజీసీ యంత్రాంగం కింద ఇరు దేశాల మంత్రులు తమ తమ శాఖల విషయాలకు సంబంధించి చర్చించి, ప్రధాని మరియు చాన్సలర్‌కు ఫలితాల సారాంశాన్ని నివేదిస్తారు.

3. చాన్సలర్ షోల్జ్‌ను రాష్ట్రపతి భవన ప్రాంగణంలో అధికారిక లాంఛనాలతో స్వాగతించనున్నారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ప్రధాని మరియు చాన్సలర్ చర్చలు జరపనున్నారు. ఇరు దేశాలకూ చెందిన సీఈవోలు మరియు వ్యాపార దిగ్గజాలతో ఇరువురు నేతలూ సమావేశమవుతారు.

4. రాష్ట్రపతి గౌరవనీయ శ్రీమతి ద్రౌపది ముర్ముతో కూడా చాన్సలర్ షోల్జ్ భేటీ అవుతారు.

5. భారత్ మరియు జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఉమ్మడి విలువలు, విశ్వసనీయత, పరస్పర అవగాహన ప్రాతిపదికగా నిలుస్తున్నాయి. భారీ పెట్టుబడులు మరియు వాణిజ్య సంబంధాలు, హరిత మరియు సుస్థిర అభివృద్ధి సాధనలో సహకారం, ప్రజల మధ్య పెరుగుతున్న సంబంధాలు తదితర

అంశాలు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేశాయి. బహుళపక్ష మరియు అంతర్జాతీయ వేదికల్లోనూ, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) సంస్కరణల కోసం జీ4లో భాగంగానూ భారత్, జర్మనీ కలిసి పని చేస్తున్నాయి.

6. 6వ ఐజీసీ కీలక నిర్ణయాలపై పురోగతి, భద్రత మరియు రక్షణ రంగాల్లో సహకారాన్ని పటిష్టం చేసుకోవడం, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా కృషి చేయడం, ప్రతిభావంతుల మొబిలిటీకి అవకాశాలను పెంపొందించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోప్రస్తుతం కొనసాగుతున్న సహకారానికి వ్యూహాత్మక గైడెన్స్‌ను రూపొందించడం తదితర అంశాలను ఇరు దేశాలు సమీక్షించుకునేందుకు చాన్సలర్ షోల్జ్ పర్యటన దోహదపడగలదు.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 20, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.